క్లుప్తంగా

గణిత విద్యాబోధన గ్రంథం ఆవిష్కరణ



గ్రంథం ఆవిష్కరిస్తున్న శంకరనందాస్వామి

సంస్థాన్ నారాయణపురం: వాస్తు, జ్యోతిష్య సిద్ధాంతి మాదగాని బుచ్చయ్య రాసిన జాతకుడి జన్మ కాల లగ్న గణిత విద్యాబోధన గ్రంథాన్ని శంకరనందాస్వామి, సిద్ధాంత కళాప్రపూర్ణ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆవిష్కరించారు. గురువారం సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీఅన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో పురోహితులు దక్షిణామూర్తి, మాడా సుధాకర్‌శర్మ, మాడ పాపయ్యశర్మ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు రథం మదనాచార్యులు, గట్టుప్పల మండల బీజేపీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ పాల్గొన్నారు.

జీఓ నంబర్ 50ను రద్దు చేయాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన సబ్‌కోర్టును రామన్నపేటకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.50ను వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సాధన కోసం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, సుంకరి జంగయ్య, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి జి.వెంకటేశం, టీడీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, బోయ దేవేందర్, పబ్బు రాజుగౌడ్, సురేందర్‌రెడ్డి, సైదులు, భూపాల్‌రెడ్డి, చిరంజీవి, వెంకటేష్, మల్లేష్‌గౌడ్, పాష, కృష్ణారెడ్డి, మోహన్, ఖయ్యూంపాష, పర్వతాలు, వెంకటేశం, లింగస్వామి, అంజిరెడ్డి, వెంకటేశం, మధుకృష్ణ పాల్గొన్నారు.

30పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : మోత్కూరు మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం నాయకులు కలిమెల నర్సింహ, నిలిగొండ మత్స్యగిరి, రాములు, ఆనందం, నాగప్ప, ముత్తయ్య, నరేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు 30 శాతం పీఆర్సీ పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కళాకారులు గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు విక్రమార్క, జూపల్లి కృష్ణరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా కళాకారులు మాపల్లె శంకర్, రాచకొండ రంగన్న, ఎండి జహంగీర్, కృష్ణ, నరేందర్, లింగస్వామి, లావణ్య, సురేష్, రాజు, పరంజ్యోతి పాల్గొన్నారు.

కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

మోత్కూరు : కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ కళా వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చింత గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ కళా వేదిక మండల అధ్యక్షుడు కలిమెల నర్సయ్య, పల్లపు సమ్మయ్య, బొడ్డుపల్లి మైసయ్య, పల్లపు శ్రీరాములు, గంజి రాములు, వల్లపు ప్రశాంత్, వరికుప్పల భాను ప్రసాద్, తాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కక్షిదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

చౌటుప్పల్: చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన న్యాయవాదుల నిరసన గురువారం 10వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా కోర్టు ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ. వాస్తవాలను కాదని మరో ప్రాంతంలో సబ్‌కోర్టు ఏర్పాటు చేసి కక్షిదారులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, పి.మహిపాల్‌రెడ్డి, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాలశ్యం వెంకటాచలపతి, పిట్టల భిక్షమయ్య, వాకిటి నర్సింహారెడ్డి, ఎస్ఆర్ భిక్షపతి, తడక మోహన్, బడుగు శ్రీకాంత్, ఖయ్యూంపాష, వెంకటయ్య, పరమేష్, రవీందర్ పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ సంబరాలు



భువనగిరి : స్వీట్లు తినిపించుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



యాదగిరిగుట్ట : స్వీట్లు తినిపించుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మోత్కూరు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



బీబీనగర్ : బాణాసంచా కాలుస్తున్న నాయకులు

భువనగిరి : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ , నాయకులు బట్టు రాంచంద్రయ్య, నాగారం అంజయ్య, బర్రె జహంగీర్, శ్రీనివాస్, దేవేందర్, శివలింగం, దర్గాయి హరిప్రసాద్, సుభాష్, ప్రదీప్, రాము, బిక్షపతి, శివశంకర్, నర్సింహ పాల్గొన్నారు.

బీబీనగర్: సుప్రీం కోర్టులో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాలకు పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, నాయకులు నరసింహ రావు, సంజీవ రావు, చంద్రయ్య, శంకర్, అమరేందర్, జంగయ్య, దేవదాసు, నవీన్ పాల్గొన్నారు.

వలిగొండ : సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకుల గురువారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, దుబ్బ దానయ్య, చలిగంజి భిక్షపతి, జానకి రాములు, పోలేపాక బిక్షపతి, సండెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాంచంద్రం, దేవేందర్, ఊదరి వెంకటేశం, నర్సింహ , అర్జున్, బక్క శ్రీనాథ్, సాయిలు, ఊదరి నర్సింహ, లింగస్వామి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి నేతాజీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు పెద్దల శ్రీను, పాంకుంట్ల బసవయ్య, కంజర్ల గణేశ్, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, నల్ల లక్ష్మణ్, కుక్క స్వామి, యాకరి నర్సింగ్ రావు, కుక్క కుమార్, కరగల్ల కుమార్, కొమ్ము లక్ష్మణ్, పోతగల్ల దానయ్య పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

యాదగిరిగుట్ట: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్ మాదిగ అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు . కార్యక్రమంలో కౌన్సిలర్ బూడి సురేందర్, జిల్లా కార్యదర్శి బూడిద జానీ, సుంచు ప్రేమ్, లక్ష్మీనారాయణ, గుర్రం మహేందర్, గుడెపు మధు, నర్సింగ్, మాటూరి శివ, నవీన్, సుంచు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం సంబరాలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెల్ల రమేష్, నల్ల చంద్రస్వామి, కుమ్మరికుంట్ల గణేష్, మేడి శ్రీనువాస్, స్వామి, లింగస్వామి, రవీందర్, నవీన్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బందెల శ్రీను, మెంట నగేష్, కూరెళ్ల చిన్నబాబు, మెంట నవీన్, కూరెళ్ల సందీప్, ఉదయ్, మహేష్, చింటు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల దళిత సంఘాల నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో బొట్ల యాదయ్య, వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, జహంగీర్, బుగ్గ శ్రీనివాస్, కొల్లూరి నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండాల : ఎస్సీ వర్గీకరణపైసుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బందెల ప్రమోద్, నత్తి యాదగిరి, గడ్డం బుచ్చిరాములు, బందెల నర్సింహ, మధు, వినోద్, శేఖర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మైలారాం రామకృష్ణ, వెంకటేశం, గణేష్, మైసయ్య, సుదర్శన్, ప్రదీప్, నరేందర్, మహేందర్ పాల్గొన్నారు.

రాజాపేట : ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక సభ్యుడు మోత్కుపల్లి నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం యాదగిరి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

చౌటుప్పల్ : హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో గురువారం జరిగిన బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలనను పక్కన పడేసిన సీఎం రేవంత్‌రెడ్డి కేవలం తన పీఠాన్ని కాపాడుకునేందుకు మాత్రమే పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు మ్యాచ్ ఫిక్సింగ్‌లా ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా వ్యక్తిగతంగా వ్యవహారాలు నడుపుతున్నారన్నారు. ఆరు గ్యారంటీలు, 420హామీలతో ప్రజల నుంచి ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు మాత్రం తప్పించుకు తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రణాళికబద్ధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి ధనుంజయ్య, ఓబీసీ మోర్చా జాతీయ కమిటీ సభ్యుడు కడగంచి రమేష్, రమనగోని శంకర్, భిక్షంగౌడ్, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, కైరకొండ అశోక్, చినుకని మల్లేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాయితి రమేష్, జంగయ్య, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

యాదగిరిగుట్ట:నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. యాదగిరిగుట్టలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బిక్షపతి, హేమేందర్, భరత్, శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం



వలిగొండ : గర్భిణులు, తల్లులకు అవగాహన కల్పిస్తున్న కృష్ణవేణి

వలిగొండ : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాకలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సీడీపీఓ శైలజ, సూపర్‌వైజర్ ధనమ్మ, ప్రేమలత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తల్లిపాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జోత్స్న అన్నారు. గురువారం మండలంలోని రహీంఖాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి, అంగన్‌వాడి టీచర్‌లు మంగమ్మ, మమత, ఏఎన్ఎం అశ్విని, ఆశ కార్యకర్త కావ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు భాగ్యలక్ష్మి, వసంత, సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు, రాయరావుపేట, బ్రహ్మణపల్లి గ్రామాల్లో గురువారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు షాహెదాబేగం, శోభ, రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం -1లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, పారిజాత, శోభ, వసంత, శివరాణి, ఉమారాణి, భాగ్య, సువర్ణ, పావని, మణెమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జంగాల కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, హెల్త్ సూపర్‌వైజర్ పెద్దలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సావిత్రి, అనురాధ, పుష్పలత, శారధ, విజయలక్ష్మి, సంతోష, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి, వై అరుణ, కవిత, పారిజాత, విమల పాల్గొన్నారు.

చౌటుప్పల్ :మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద, ప్రాథమిక ఆరోగ్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, సూపర్‌వైజర్‌లు మాధవి, ధనమ్మ, సుజాత, శశికళ, ఇస్తారి, వసంత, సరళ, వేణుగోపాల్, యాదమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లారామారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మధిరమ్మ, జెడ్పీ హెచ్ ప్రధానోపాధ్యాయులు పద్మ, అంగన్‌వాడీ టీచర్లు నిరీక్షణ, కవిత, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, సంధ్య, అంగన్‌వాడీటీచర్ దంతూరి భాగ్యమ్మ, సంతోష, మహేశ్వరి, నవ్య, కిష్టయ్య, సాయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి

రాజాపేట : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింగరావు, లక్ష్మణ్, బెడిదె కృష్ణ, బూర్గు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ఆలేరురూరల్ : ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ వి.జయంత్ కుమార్ అన్నారు. మండలంలోని టంగుటూరు లోని జెడ్పీఎచ్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి, అశోక్, అనుష అశోక్, ప్రమీల పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

రామన్నపేట: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని మండల వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్ అన్నారు. గురువారం మండలంలోని పలు పీహెచ్‌సీ సబ్‌సెంటర్లను ఆయన సందర్శించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

విద్యుత్ సమస్యలపై సమావేశం

బీబీనగర్: విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద విద్యుత్ అధికారులు గురువారం విద్యుత్ సమస్యలపై వినియోగదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వినియోగదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనాథ్, డీఎస్ మల్లికార్జున, ఏడీ క్రిష్టయ్య, ఏఈ మనోహర్‌రెడ్డి, లైన్‌మెన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధి చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బ్రహ్మం, బైండ్ల సుజాత, బాలమణి, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులు నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన మందుల వంశీ (23) ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఎస్ఐ నాగరాజు హామీతో నిరసనను విరమించారు. నిరసన తెలిపిన వారిలో మృతుడి తల్లిదండ్రులు మందుల యాదగిరి, పార్వతమ్మ, సాయి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి/రామన్నపేట : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీని గురువారం రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మాటూరి బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోల్లేపల్లి స్వామి, జిల్లా అధ్యక్షుడి గా సురుపంగ ప్రకాష్, కార్యదర్శిగా వనం ఉపేందర్, కోశాధికారిగా కొత్త లలిత, ఉపాధ్యక్షులుగా కొండాపురం మనోహర్, అంజనేయులు, శ్యాంసుందర్, సహాయ కార్యదర్శులుగా గడ్డం యాదగిరి, బర్ల పార్వతి, తుంగ భూపాల్‌రెడ్డి, సభ్యులుగా ఏర్పుల శివయ్య, కొలనుపాక నాగయ్య, కీసర వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరి : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు,పద్మ, పాండు, బబ్లూ, పుట్ట వీరేస్,నువ్వుల సుధాకర్, ఎక్బాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా గురువారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నం చేశారు. కాగా ఎస్ఐ భాస్కర్‌రెడ్డి దిష్టిబొమ్మను లాక్కొని వెళ్లిపోయారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి , మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, చిట్టిపోలు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, బాల్‌నర్సింహ, మల్లేశ్, మాధవరెడ్డి, కర్నాటి అంజమ్మ, రాజేశ్వరీ, కల్కూరి శ్రీకాంత్, యాదగిరి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి.ఖలీల్, పాండరి, మహేశ్వరం మహేందర్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎ.కిష్టయ్య, రాజు, దయాకర్, సాయి, రంజిత్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

మోత్కూరు : ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కట్టా ఇంద్రజ్యోతి, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రమేష్, గజ్జి మల్లేష్, మల్లయ్య, యాదగిరి, మచ్చగిరి, విద్యాసాగర్, శ్రీను, రమేష్, అశోక్, వెంకన్న, ఆంజనేయులు, హరీష్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాపై ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, బీస కృష్ణంరాజు, బొట్ల శ్రీను, వెంకటేష్, పన్నాల అంజిరెడ్డి, బురాన్, లింగం, మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ జెడ్పీటీసీలు తోటకూరి అనురాధ, కర్రె కమలమ్మ, పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్ మమత సాయి యాదవ్, రిజ్వానాయాకూబ్ ఉన్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, మమత నరేందర్ రెడ్డి, పాండరి, వెంకటేశం, సత్యనారాయణ, రాజు, స్వామి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పాశం విష్ణు, ఆంథోని, జనార్దన్ రెడ్డి, దేవగిరి, రవి, అరవింద్ ,పరమేష్, అబ్బులు, మల్లేష్, నరేష్, పరుశురాములు పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, పార్టీ సెక్రెటరి జనరల్ భాస్కర్ గౌడ్, వీరేషం, జశ్వంత్, నరేందర్, సుదర్శన్, రాజు, బాలకృష్ణ, సురేష్, రాజు, కనకయ్య పాల్గొన్నారు.

క్షమాపణలు చెప్పాలి

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసి న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అ నంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, బేతి రాములు, నర్సింహులు, దయ్యాల సంపత్, రవి, బాలరాజు, హరినాథ్, రామ్‌ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో ప్రజా నాట్యమండలి పాత్ర కీలకం

భువనగిరి: తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజానాట్య మండలి పాత్ర కీలకమని మండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్ అన్నారు. గురువారం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'ప్రజానాట్య మండలి కళాకారులను కలుద్దాం.. సమగ్ర సాంస్కృతిక విధానాన్ని కోరుదాం' అనే నినాదంతో కలల పండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలి జిల్లా అధ్యక్షుడు బుషపాక నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఎశాల అశోక్, పుట్ట రమేష్ పాల్గొన్నారు.

35వసారి రక్తదానం

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృ దేవోభవ- పితృ దేవోభవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ 35వ సారి రక్తదానం చేశాడు. కాలు విరిగి ఆపరేషన్ కోసం కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సూరమ్మ అనే మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా.. నవీన్ గురువారం ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశాడు.

విద్యార్థులు ఓట్లేశారు!



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న విద్యార్థినులు

యాదగిరిగుట్ట: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థి నాయకుల ఎన్నికను నిర్వహించారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. కాగా హైడ్ బాయ్ కోసం అరుణ్‌కుమార్, ఎం.హర్ష రత్నాకర్, బి.మనోజ్, రాహుల్ .. హెడ్ గర్ల్ కోసం ఎస్.భార్గవి, ఎం.మానస, బి.నైనిత, ఎండీ సాలేహా, సంహితలు పోటీలో నిలబడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు ఎలా వేయాలి, అభ్యర్థులు ప్రచారం ఎలా నిర్వహించాలి.. ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది అనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల క్యూలో నిల్చుని ఓట్లు వేశారు. ఎన్నికల ఫలితాలను శుక్రవారం సాయంత్రం వెల్లడించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మిర్యాల దుర్గా ప్రసాద్ తెలిపారు.

కాచం కృష్ణమూర్తికి నివాళి

భువనగిరిటౌన్ : సీపీఎం సీనియర్ నాయకులు కాచం కృష్ణమూర్తి వర్ధంతిని గురువారం పట్టణ కేంద్రంలో సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, బట్టుపల్లి అనురాధ, నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ముత్యాలు, బోడ భాగ్య పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు. సీపీఎం సీనియర్ నాయకుడు కాచం కృష్ణమూర్తి వర్ధంతిని గురువారం మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, రాములమ్మ, అంజయ్య, నర్సింహ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం కాచం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదం విష్ణు, మధు, జగన్, లక్ష్మయ్య, యాదగిరి, రాజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాచం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో దూపటి వెంకటేష్, చంద్రశేఖర్, జూకంటి పౌల్, తులసయ్య, గణేష్, లక్ష్మినారాయణ, మల్లేష్, భాస్కర్, సిద్దులు పాల్గొన్నారు.